
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం
01 అక్టోబర్ 2025    పేజీలు : 08






## దుర్గాదేవిగా కన్యకాపరమేశ్వరి దేవి

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతినిత్యం ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి శ్రీ సూక్త అభిషేకం, శ్రీ అమ్మవారి అష్టోత్తర సహస్ర నామార్చన, త్రిశతి, దేవి ఖడ్గమాల సప్తశతి పారాయణం పూజలు జరిగాయి. ఆలయంలో నిమ్మకాయలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.

## మత మార్పిళ్లు చేయడమే
# వృత్తిగా పెట్టుకున్నారు

- సీఎం ఆరెస్సెస్ వాదిలా కనపడుతున్నారా..
- ఆస్తుల గురించే తప్ప.. మీకు ఆధ్యాత్మికత గురించి ఏం తెలుసు ?
- వైఎస్ షర్మిలపై మంత్రి ఆనం ఆగ్రహం



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగన్, ఆయన సోదరి వైఎస్ షర్మిల హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అభిప్రాయం ఏదైనా పార్టీకి సంబంధించి చెప్పొచ్చు కానీ పరిపాలన చేస్తున్న పాలకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. మీరు పూజించే మతంపై మీకు గౌరవం ఉండొచ్చు కానీ, ఇతర మతాలను గౌరవించడం కూడా తెలిసి ఉండాలి.. అది మీ బాధ్యత అన్నారు. మతాన్ని కించపరిచే విధానం మంచి సాంస్కృతి కాదు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని హేళనగా మాట్లాడటం దారుణమన్నారు. గతంలో మీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని

-మిగతా 2లో

### చింతలపాలెంలో అంతర్గత రోడ్లు అధ్వానం

పట్టించుకోని, అధికారులు, ప్రజా ప్రతినిధులు



వివరాలు 4లో

### మిస్ సౌత్ ఇండియా నవీన శెట్టికి ఘన సన్మానం

లోపల పేజీలో

## జీఎస్టీ 2.0పై ప్రజలకు
# అవగాహన అవసరం

వివరాలు 2లో







## కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వెజెండ్లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు నగరంలోని కలెక్టరేట్‌కు వచ్చిన ఎంపీ.. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. జిల్లా సమస్యలను, చేపట్టాల్సి న అంశాలు, పెండింగ్ విషయాలపై మాట్లాడారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా జిల్లాకు ఎస్పీగా వచ్చిన అజితను జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసిన ఎంపీ.. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై మాట్లాడారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను..
# అడ్డుకుంటాం

మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధనరెడ్డి వెల్లడి





నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ.. వైసీపీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరీగ మురళీధర్, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేసే కార్యక్ర మంలో మంగళవారం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు, రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్‌బాబు నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా.. రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నెల్లూరు జిల్లాలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కామరాజు అధ్యక్షతన

-మిగతా 2లో

## 4 పథకాల్లోనే ఆత్మకూరు ప్రజలకు

# రూ.301.5 కోట్ల ప్రయోజనం






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరుమండలాల ప్రజలకు నాలుగు సంక్షేమపథకాలతోనే 65.22కోట్ల రూపాయల ప్రయోజనం జరిగిందని, అన్నదాత సుఖీభవ కూడా కోట్లాది రూపాయల ప్రయోజనం ఒనకూడిందని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యాలయం నుండి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నాలుగు సంక్షేమ పథకాల ద్వారా ఈ మేరకు ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. తల్లికి వందనం పథకంద్వారా రాష్ట్రంలో 67లక్షల 27వేల 164 మందికి 10వేల 91కోట్ల రూపాయలు లభించగా ఆత్మకూరు నియోజకవర్గంలో 28వేల 927 మందికి 4339 కోట్ల రూపాయలు లభించాయని వారు వివరించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు15వతేదీ ప్రభుత్వం ప్రారంభించగా 4శాతం బస్సుల్లో మహిళలు ప్రయాణిస్తున్నారని, ఇప్పటి వరకు ఆత్మకూరు డిపో పరిధిలో 4లక్షల 62వేల 892 మంది ప్రయాణించగా 1కోటి 87లక్షల 30వేల రూపాయల మేరకు ప్రభుత్వానికి వ్యయం అయిందన్నారు. ఎన్టీయార్ భరోసా పెన్షన్లు రాష్ట్రంలో ప్రతినెలా 63లక్షల 71వేల 342 మందికి 2750కోట్ల 85లక్షల 77వేల 580 మందికి గాను 4 వేలు, 6 వేలు, 15వేలు, 10వేల వంతున పంపిణీ జరిగిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో 37150మందికి 16కోట్ల 17లక్షల 52వేల 500 రూపాయలు పంపిణీ జరుగుతునందన్నారు. ఈప్రకారం ఇప్పటివరకు 236 కోట్ల 38 లక్షల రూపాయలు పంపిణీ జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు 3ఉచిత గ్యాస్ కనెక్షన్లు ప్రభుత్వం ఇస్తుండగా ఆత్మకూరు నియోజకవర్గంలో గత నవంబరునుండి ఈఏడు జూలై వరకు 56287మందికి 3కోట్ల 78లక్షల 55వేల 720 రూపాయలు ప్రభుత్వం ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో జమఅయిందని వారు వివరించారు. ఇచ్చిన హామీల ప్రకారం ఈపథకాలను అమలుచేస్తుండగా ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హులైనవారంతా ప్రయోజనం పొందుతున్నారన్నారు. వైసిపి వారు ఎంతగా హామీలగురించి విమర్శలు చేసినా ఎద్దేవా చేసినా కూటమి ప్రభుత్వం అన్నింటినీ అమలు జరుగుతుందన్నారు. పెన్షన్లు ఇళ్లవద్దకు ఇవ్వలేరని ప్రతిపక్షం విమర్శలు చేసినా కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఠంచన్‌గా 1వతేదీ నాడే ఇళ్ళవ ద్దనే పంపిణీ చేయిస్తున్నారని, 1వతేదీ ఆదివారం లేదా సెలవుదినం అయితే ముందురోజే ఇళ్ళ వద్ద పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల పరిస్తితి ఇలా ఉండగా.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సాధించిన వందలాది కోట్ల రూపాయలతో సిమెంటురోడ్లు, ఇతర రోడ్లు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇప్పటికే పాఠశాలల అభివృద్ధికి 106కోట్లు నిధులు సాధించారని, దేవాలయాల నిర్మాణాలకు దాదాపు రూ.కోటి సాధించారని వారు వివరించారు.

### జీఎస్టీ 2.0పై ప్రజలకు

# అవగాహన అవసరం

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

పేద, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించే నిమిత్తం జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సోమసుందర ప్రసాద్ తదితరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 8 జీఎస్‌టీపై నిర్వహించే అవగాహన సదస్సుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. జీఎస్‌టీ 2.0పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరపత్రాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. నిత్యావసరాల ధరలు తగ్గడంతో పాటు.. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, పలు విభాగాల అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

*(మొదటి పేజీ తరువాయి)*

నియోజకవర్గ ఇన్చార్జీలు, జిల్లాలోని నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం నాయకులు, విద్యావంతులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో విద్యా, వైద్యం అనేది ప్రజల ప్రాథమిక హక్కు అన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని ప్రజలకు అందించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. అంబేద్కర్ ఆశయానికి విఘాతం కలిగించే విధంగా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు చంద్రబాబు సంసిద్ధమయ్యాడని వివరించారు. గతంలో చంద్రబాబు రాష్ట్రానికి ఎన్నో సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా, ఒక్క మెడికల్ కాలేజీ గానీ, ఒక్క మెడికల్ సీటును కూడా రాష్ట్రానికి తీసుకొని వచ్చిన దాఖలాలు లేవన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకుని వచ్చి, 5 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి అడ్మిషన్లు జరుగుతున్న తరుణంలో, వివిధ నిర్మాణ దశలలో ఉన్న మిగిలిన కాలేజీలను పూర్తి చేయకుండా, చంద్రబాబు ప్రైవేటీకరణ చేసి, తన బినామీలకు అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి తీసుకొని వచ్చిన 17 మెడికల్ కాలేజీల ద్వారా గతంలో ఉన్న 2,360 సీట్లకు అదనంగా 2550 సీట్ల చేర్చడంతో, వాటి ద్వారా రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు వైద్య విద్యను అందుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని



రాష్ట్ర ప్రజలందరూ నిరసిస్తున్నారు. కోవిడ్ లాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వ వైద్యశాలలు పని చేయడం కారణంగా చాలా మంది పేదలు తమ ప్రాణాలను కాపాడుకున్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించడంతోపాటు, పేదలకు వైద్యాన్ని అందించాలనే దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసుకొని వచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను అమ్ముకొని సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, విద్యావేత్తలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నా, సమావేశాలు, నిరసనలు తెలియజేస్తున్నా, చంద్రబాబు తనకు ఏమీ పట్టనట్లు ప్రవర్తిస్తున్నాడని చెప్పారు. చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల కాలేజీల ప్రైవేటీకరణపై మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు.

## మత మార్పిళ్లు చేయడమే వృత్తిగా పెట్టుకున్నారు


*(మొదటి పేజీ తరువాయి)*



మతాలను గౌరవించి, అన్ని దేవాలయాలకు వెళ్లి పూజలు చేసే వారని, కానీ దురదృష్టం రాజశేఖర్ రెడ్డి ఇద్దరు పిల్లలు కలిసి హిందూ మతాన్ని ప్రతిసారి ద్వేషిస్తున్నారని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సూపరిపాలన చేయాలని గతంలో మీ అన్నకు పగ్గాలు ఇస్తే.. హిందూ మతాలను దెబ్బతీసే విధంగా మీ అన్న పాలన సాగిందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రజలు 11 సీట్లు ఇచ్చినా.. గుణపాఠం రాలేదన్నారు. జగన్ తీరు ఇలా ఉంటే, ఈయన చెల్లి షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉండి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడుతుంది అని, కాంగ్రెస్ పార్టీ, వైస్సార్సీపీ పార్టీలు ఈ రాష్ట్రంలో తల ఎత్తుకునేబ్యారేజ్ పరిస్థితి లేదన్నారు. ఆలయాలు కట్టే బదులు సమాజానికి అవసరమైన టాయిలెట్‌లు కట్టాలని సలహాలు ఇస్తారా.. మీ దృష్టిలో టాయిలెట్లు ఆలయాలు ఒకటేనా, మీ ఆలోచన ఇంత దిగజారిందా.. అని మండిపడ్డారు. హిందూమతాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో విమర్శించడం ఇవాళ ప్రతి ఒక్కరికీ అలవాటైపోయిందని, టీటీడీ నిధులతో 5 వేల గుళ్లు నిర్మిస్తామంటే వైఎస్ షర్మిళకి వచ్చిన నొప్పేంటో అర్థం కావడం లేదన్నారు. దేవాలయాలు నిర్మించాలని సీఎం సూచిస్తే.. మీకు ఆయన ఆరెస్సెస్ వారిలా కన్పిస్తున్నారా ? టీటీడీకి వచ్చే నిధులను సద్వినియోగం చేయడంతో పాటు ధర్మ ప్రచారానికి ఉపయోగపడేలా వివియోగించమని, దేవాలయాల నిర్మాణాలను చేపట్టాలని సీఎం చెబితే మీకు అంత బాధ దేనికన్నారు. టీటీడీ అనేది ప్రభుత్వ ఖజానా కాదు, ఆ సంస్థకు వచ్చే విరాళాలను వినియోగించడానికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయి, దానికి అనుగుణంగానే వాటిని ఖర్చు పెడతారని తెలిపారు. దళిత వాడల్లో గుళ్లు నిర్మిస్తే ఇతర మతాలకు నష్టం జరుగుతుందనే ఆందోళనే షర్మిళలో కన్పిస్తోందన్నారు. సున్నితమైన అంశాల మీద మాట్లాడం ద్వారా మతాలు, కులాల మధ్య చిచ్చు రేపే అంశమే మీ మాటల్లో ఈ రకమైన వ్యాఖ్యల ద్వారా ప్రచారం పొందాలనే కాంక్షే మీ మాటల్లో ధ్వనిస్తోందన్నారు. తిరుమల వేంకటేశ్వస్వామికి వచ్చిన విరాళాలు పక్కదారి పట్టినప్పుడు మీరు నోరు తెరిచి మాట్లాడలేక పోయారు. విరాళాల సొమ్ము దోచుకున్నప్పుడు సైలెంటుగా ఉన్న మీరు.. ఇప్పుడు దేవాలయాల నిర్మాణం చేపడతామంటే మాత్రం తెగ విమర్శలు చేస్తున్నారు. అయినా మీకు ఆస్తుల గురించే తప్పు.. ఆధ్యాత్మికత గురించి ఏం తెలుసులెండి..? మత మార్పిళ్లు చేయడమే వృత్తిగా పెట్టుకున్న మీకు, దేవాలయాల నిర్మాణం నచ్చకపోవడమనేది ఆశ్చర్యాన్ని కల్గించడం లేదన్నారు. ఇదే సలహాను మీరు చర్చికో, మసీదుకో ఇవ్వగలరా ? అని మండిపడ్డారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనిలోనూ రంధ్రాన్వేషణ పక్కన పెట్టి సమాజానికి ఉపయోగపడే అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.

# ఎండి కార్యాలయం స్పందించదు

- అజయ్ జైన్ జీ మీరైనా జోక్యం చేసుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయండి..
- నెల్లూరులో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపిన బీజేపీ నేత మిడతల రమేష్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పూర్తయిన 8 లక్షల గృహాలు అసంపూర్ణంగానే ఉన్నాయి. కనీస వసతులు లేనందున లబ్ధిదారులు చేరేందుకు ఇష్టపడడం లేదు. లేవట్ల లెవెలింగ్‌లో సుమారు 201 కోట్లు ఖర్చు చేశారు. తట్టేడు మట్టి వేయకుండా లెవలింగ్ నిధులు దారి మళ్లించారు. 15శాతం అధికారులకు మిగత సొమ్ము కాంట్రాక్టర్లు పంచుకున్నారు. స్టీల్ కొనుగోలులో బయట బహిరంగ మార్కెట్లో టన్ను 58,000 ఉంటే అనవసరంగా అధిక ధరలకు 73వేల నుండి 63వేల మధ్యలో కొనుగోలు చేసి కేంద్ర నిధులు దుర్వినియోగం చేశారు. 100 కోట్లవరకు అధికారులకు ముడుపులందయని సమాచారం. రాష్ట్ర గోడౌన్లలో తుప్పు పట్టి నిరుపయోగంగావున్నా నిల్వ ఉన్న స్టీల్ 115 కోట్ల విలువ చేస్తుంది. ఎవరు అడగకపోయినా బిఎల్ స్టేజిలో అడ్వాన్స్ పేమెంట్లు 300 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ఆ విలువ కలిగిన పనులు జరగలేదు. బేస్ మెంట్ల స్టేజిలో ఆదాయం పొందిన కాంట్రాక్టర్లు అడ్వాన్సులు తీసుకొని పనులు వదిలేశారు. సిఆర్‌డిఏ అమరావతి పరిధిలో కూటమి ప్రభుత్వం 25 లేఔట్ రద్దు చేసింది. బేస్మెంట్ స్టేజీలో 20కోట్లు అడ్వాన్స్ పేమెంట్ ఇచ్చారు. ఆ పేమెంట్స్ రికవరీకు ఎవరు జవాబుదారితనం వహించే పరిస్థితి లేదు. ఇసుక ఉచితమన్నారు. ఇంటికి 15000 రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఆన్లైన్‌లో కనిపించకుండా ముందస్తు ఒప్పందంతో మైనింగ్ శాఖకు మళ్ళించి జేపీ వెంచర్‌కు 950 కోట్లు చెల్లించారు. గృహాలకు పెయింట్లు కొరకు 86 లక్షలు కు కొనుగోలు చేశారు. వాస్తవంగా పెయింట్స్ ఎవరికి ఇవ్వలేదు. లబ్ధిదారుల నుండి ఇంటికి 245 వసూలు చేశారు. ఓన్లీ ఆర్ట్స్‌కు సుమారు 11కోట్లు చెల్లించారు.. ఏ ఇంటికి స్టిక్కర్లు ఇవ్వకుండా ఇంటికి 1100 వసూలు చేస్తున్నారు. తలుపులు ద్వారా బంధనాలు కిటికీలు సానిటరీ మెటీరియల్. వాటర్ ట్యాంక్. ఎలక్ట్రిఫికేషన్ వీటికి 370 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఫైనల్ బిల్లు చేసిన ఇలలో ఈ మెటీరియల్ కనిపించలేదు. పలు పర్యాయాలు ఎండి కార్యాలయం దృష్టికి నాణ్యమైన ఇల్లు కొరకు, అధికారుల అక్రమాలు అవినీతిపై ఫిర్యాదులు చేసిన ఎండి కార్యాలయం స్పందించడానికి ఇష్టపడడం లేదు. సీనియర్ మోస్ట్ ఐఏఎస్ గౌరవనీయులైన మీరు హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా జోక్యం చేసుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి. పూర్తిస్థాయిలో నిర్మించిన గృహాలు లబ్ధిదారులకు అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి. గాంధీకి విజ్ఞప్తి చేసిన ఈ కార్యక్రమంలో అల్లూరు నాగేంద్ర సింగ్, సృజన, పద్మ, బుధవారం బాలాజీ, రాములు యాదవ్, నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా దేవిగా అన్నపూర్ణదేవి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా తొమ్మిదవ రోజు మంగళ వారం దుర్గాష్టమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్లచెరువు శివకుమార్ శర్మ గారి ఆధ్వర్యంలో అమ్మవారికి మహా దుర్గ అలంకారంతో పూజలు నిర్వహించారు. దేవి పీఠార్చన సహిత సామూహిక లలితా సహస్ర నామ కుంకుమార్చన అత్యంత వైభవంగా జరి గింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి, గీతిక దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

# నెల్లూరు శివారులో హత్య

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం పరిధిలోని నెల్లూరు నగర శివారు బుజబుజ నెల్లూరులో దారుణ హత్య సంభవించింది. మల్లి అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఈ ఘటన బ్రాందీ షాపు వెనుక చోటుచేసుకోవడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఇటీవల జిల్లాలో నేరాలు తగ్గడంతో ప్రజలు ప్రశాంతంగా గడుపుతుండగా, ఈ హత్యతో మళ్లీ ఉలికిపాటు నెలకొంది. కత్తులకు విరామం ఉన్నా.. హత్యలకు మాత్రం అంతరాయం మాత్రమే తప్ప ముగింపు రాలేదని ఈ సంఘటన సూచిస్తోంది. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ ఎమ్మెల్సీ పని బురద చల్లడమే

- నెల్లూరు సంతపేట మార్కెట్లోని అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం బస్తాలు, లక్ష రూపాయల నగదు అందజేసిన నారాయణ సైన్యం
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన నెల్లూరు నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి
- మంత్రి నారాయణ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు
- ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి వారు విమర్శించడమే పనిగా పెట్టుకోవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని సంతపేట పాత దుస్తుల మార్కెట్ వద్ద అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులుతో పాటు నారాయణ సైన్యం ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు, కొంత నగదును టిడిపి శ్రేణితో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు నగర మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి మీడియాతో మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు పాత దుస్తుల షాపుల సముదాయంలో అగ్నిప్రమాదం సంబంధించి పలువురికి నష్టం వాటిల్లడం బాధాకరమన్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ ఫోన్లో వివరాలు అడిగి వెంటనే టిడిపి శ్రేణులను పంపి బాధితులతో మాట్లాడారు. అలాగే బాధితులకు సహాయంగా మంత్రి నారాయణ తరుపున కొంత నగదు అందజేసేందుకు ప్రకటించారు. మంత్రి నారాయణ ప్రస్తుతం విదేశ పర్యటనలో ఉన్నారని, నెల్లూరుకు రాగానే బాధితులను మంత్రి నారాయణ పరామర్శించి చెప్పిన ప్రకారం ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అయితే ఇటీవల ఈ షాపులను పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఇష్టానుసారంగా మంత్రి నారాయణపై విమర్శించడం సరికాదంటూ మండిపడ్డారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ ఆ విషయం మరిచిపోయి మంత్రి నారాయణను విమర్శించడమే పనిగా పెట్టుకుని తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలంటూ ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సంతపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దశరథ రామారావు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్

# నూతన తాత్కాలిక కమిటీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో డాక్టర్ సిఆర్ఆర్ కాలేజీ ప్రాంగణంలో సైదాపురం మండలంలోని పలు గ్రామా లలో మాదిగలు అందరూ కూడా మంగళవారం మధ్యాహ్నం సైదాపురం సిఆర్ఆర్ కాలేజీ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీ ఎస్, ఇతర సంఘ నాయకులు అందరూ కలిసి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజక వర్గంలో ఆరు మండలాలు ఉండగా అందులో మూడు మండ లాలను భి1 మూడు మండలాలను బీ2గా విభజించుకుని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ద్వారా మండల కమిటీలను ఎన్ను కోవడం జరి గింది. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పటిష్టం చేసి మాదిగలను చైతన్య పరుచుటకు, రాజ్యాధికారం వైపు నడిపించడం గురించి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘాల ద్వారా పలు సలహాలు సూచనలు మండల కమిటీ నాయకులకు తెలపడం జరిగిందని స్వరూపాక ఉదయ్ కుమార్ మాదిగ తెలిపారు. అందులో భాగంగా సైదాపురం, రాపూరు, కలవాయి మండలాల నుండి మాదిగ నాయకుల సమీక్ష సమావేశం సైదాపురం సిఆర్ఆర్ కాలేజ్ నందు నిర్వహిం చారు. అయితే ప్రతి గ్రామం నుండి కమిటీ నాయకులుగా ఉన్నటువంటి వారు రాకపోవడం తో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద వెంకటేశ్వర్ మాదిగ ఆధ్వర్యంలో తాత్కాలిక మండల కమిటీని వేయడం జరిగిందని మంగళ పూరి చిరంజీవి మాదిగ ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 19వ తేదీన మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భం గా ప్రతి మండలంలోని మాదిగలను చైతన్యపర్లు గా తీర్చిదిద్ది నెల్లూరులో అక్టోబర్ 19వ తేదీ జరగబోవు మహాసభను జయప్రదం చేయాలని సురపాక ఉదయ్‌కిరణ్, డాక్టర్ ఆత్మకూరు వెంకట ఆదిశేషు మాదిగ తెలిపారు. కార్యక్ర మంలో సైదాపురం రాపూరు కలవాయి మండల కమిటీ నాయకులు, జాతీయ అధ్యక్షులు మంద వెంకటేశ్వర్ మాదిగ సూరపాక ఉదయ్ కిరణ్ మాదిగ పందెటి అంబేద్కర్ మాదిగ చింతకుంట అంకయ్య మాదిగ సర్వేపల్లి భాస్కర్ మాదిగ ఆత్మకూరు వెంకటేష్ మాదిగ మంగళ పూరి చిరంజీవి మాదిగ, ఇతరులు పాల్గొన్నారు.

# లింగంగుంటలో సందడిగా శరన్నవ రాత్రి ఉత్సవాలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతసాగర మండలం లింగంగుంట గ్రామంలోని చింతాలమ్మ, అంకాలమ్మ దేవస్థానంలో మంగళవారం 8వ రోజున దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందడిగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయ కర్తగా కేత రాఘవరెడ్డి వ్యవహరించారు. చింతాలమ్మ, అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



# చింతలపాలెం గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానం

## పట్టించుకోని, అధికారులు, ప్రజా ప్రతినిధులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం చింతలపాలెం గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ముఖ్యంగా రామాలయం వెనుక వీధి అత్యంత దుర్గంధ భరితంగా తయారైందని చిన్నపాటి వర్షం వచ్చిన బురద మయం అవుతుందని ఉదయగిరి జనసేన ఐటి కోఆర్డినేటర్ గొల్ల వెంగళరావు పేర్కొన్నారు. మంగళవారం అయినా విలేకరులతో మాట్లా డారు. గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామంలో ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయని వివరించారు. ప్రధానంగా రామాల యం వెనక వీధి గత కొంతకాలంగా అత్యంత దైనియంగా తయారైంది అన్నారు. సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కొద్దిపాటి వర్షం వచ్చిన రహదారిమొత్తం బురదమయంతో వర్షపు నీరు వచ్చి దుర్గంధ భరితంగా తయారవుతుందని అన్నారు. ఈ రామాలయ వెనక వీధిలో చిన్న పాటి వర్షం వచ్చిన పాదాచార్యులు కూడా నడవలేని పరిస్థితి కనిపిస్తుందన్నారు. మురుగు నీరు నిల్వ చేరడంతో ఆ విధి మొత్తం దుర్గంధం వెదజల్లి దోమలకు నిలయంగా మారిందన్నారు. అలాగే గ్రామంలో సైతం అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అధికారులు, నాయకు లు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. రహదారులు వెంట వెళ్లే వృద్ధులు, చిన్నారులు, మహిళలు, బురదలో జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని జనసేన ఐటి కోఆర్డినేటర్ వెంగళరావు అన్నారు. గ్రామం లో అత్యవసర సమయంలో అంబులెన్స్ లాంటి వాహనాలు కూడా గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే నాయకులు అధికార లు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని జనసేన ఐటి విభాగ అధ్యక్షులు వెంగళరావు కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతోపాటు ఈ సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

### ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో

# పాత రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలి : బీసీఈఎఫ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం బీసీ ఈఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీఈఎఫ్ వి.మాధవ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బీసీలకు జరుగు తున్న అన్యాయాలను క్షుణ్ణంగా వివరించారు. పాత రిజర్వేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీఈఎఫ్ నేతలు మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగ, నిరుద్యోగుల హక్కుల సాధనకు రిజిస్టర్ సంఘం బీసీఈఎఫ్ అని వివరించారు. బీసీలకు ఎక్కడ అన్యాయం జరిగినా సంఘటితంగా ఉద్యమిస్తామ ని తెలిపారు. గతంలో బీసీ సంఘాల మీద చిన్న చూపు ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. బీసీ నిరుద్యోగ, ఉద్యోగులకు నష్టం జరిగినప్పుడు ప్రశ్నించే పరిస్థితి గతంలో ఉండేది కాదన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ను కాపాడుకోవాల్సిన అవసరం యావత్ బీసీ సమాజం మీద ఉందన్నారు. ఆ దిశగా చైతన్య పరచాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ప్రస్తుతం జనాభాలో అధిక శాతంగా ఉన్న బీసీలు వారికి జరుగుతున్న అన్యాయాలను లోతుగా పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రకాల యూనియన్‌లు, ప్రజాసంఘాల నాయకులు, బీసీ మేధావులు అందరం ఏకమై మనకు జరుగుతున్న అన్యాయాలను సంఘటితంగా పరిష్కరించు కోవాల్సిన ఆవశ్యకతను గూర్చి వివరించారు. పెంపొందించాలని పిలుపునిచ్చారు. పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోబడతాయని, ఏ జాతి అధికారాన్ని పంచుకోదో ఆ జాతి క్రమంగా అదృశ్యం అవుతోందని హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధంగా మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రసాదించిన 27శాతం రిజర్వేషన్‌ల సమయంలో అల్ల కల్లోలాలు సృష్టించారని, కానీ ఎలాంటి యాజిటేషన్ లేకుండా స్వల్ప జనాభా ఉన్న ఆధిపత్యకులాలకు పదిశాతం రిజర్వేషన్ లను కట్టబెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు, పూలే, పెరియార్, అంబేద్కర్,కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. మొదటితరంలో ఉద్యోగాలు తీసుకునే సమయంలో ప్రభుత్వాలు, రిజర్వేషన్‌లను కత్తిరించడం అన్యాయమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన డియస్సి, పోలీస్ రిక్రూట్మెంట్ మెంట్ తదితర ఉద్యోగాలలో హారిజంటల్, ఈడబ్ల్యుఎస్ తదితర విధానాలలో రిజర్వేషన్ వర్గాలు, మహిళలు నష్ట పోయారని రాబోయే నియామకాలలో ఆ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత బీసీఈఎఫ్ మీద ఉందన్నారు. బీసీ రిజర్వేషన్‌లపై అవగాహన సమావేశాలు ముమ్మరం చేస్తామన్నారు. బీసీ భావజాలం పెంపొందించేందుకు స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు బీసీఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసిలి సురేష్,ట్రెజరర్ గుమ్మడి వెంకటరత్నం ఆధ్వర్యంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**నెల్లూరు జిల్లా నూతన కమిటీ :**

గౌరవాధ్యక్షులు ఏపూరి ప్రభాకర్, అధ్యక్షులు తుమ్మూరవి, ప్రధాన కార్యదర్శి పి.చెన్నక్రిష్ణయ్య, కోశాధికారి ఈ.బాలరాగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.రమణయ్య, ఉపాధ్యక్షులు నరసింహారావు, వెంకటయ్య తదితరులు సహాయం కార్యదర్శులు వేణు, నాగనరసింహులు తదితరులు, మహిళా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# రక్త దాన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి ఏరియా వైద్యశాలలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. నుండి ఐకాన్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా వైద్యశాల డాక్టర్స్ విజయ వాణి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ హరిత, డాక్టర్ మౌలాలి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, వైద్యశాల సిబ్బంది, వైద్యశాల అభివృద్ధి కమిటీ, మీ సేవ ఫౌండేషన్ బ్లడ్ మోటివేటర్స్ వినయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. అక్టోబర్ ఒకటో తేదీన కావలి ఏరియా వైద్యశాలలో రక్తదానం మీ సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని యువకులందరూ స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేయవలసిందిగా కోరారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి




రక్తదానం చేసి కొంతమంది ప్రాణాలు అయినా కాపాడ్డానికి మనం తోడ్పాటు అందియాలని తెలిపారు.

## బీడీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి మహాసభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరి గింది. అనంతరం బీడీ కార్మిక సంఘం రూరల్ కన్వీనర్ షేక్ షబ్బీర్ మాట్లాడుతూ.. బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా రెండో మహాసభ సిఐ టియు జిల్లా ఆఫీసు నందు 1-10-2025 ఉదయం 10గంటలకు ప్రారంభ మవుతుంది కావున బీడీ కార్మికులు వారి సంక్షేమం కోసం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రుణాలు మంజూరు చేయాలని ప్రతి బీడీ కార్మికుడికి 3వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని హాస్పిటల్‌లో డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూని యన్ సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

## వేణుని పరామర్శించిన మలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో తిరువీధి వేణు అనా రోగ్యంతో ఇటీవల బాధ పడుతూ నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మంగళవారం వైద్యశాలకు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకి భరోసాను కల్పించారు.



## మహిషాసుర వర్ధిని అలంకారంలో దుర్గమ్మ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం కామిరెడ్డిపాడు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు హెూమాలు నిర్వహించారు. దుర్గమ్మ మహిషాసుర వర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తగా కామిరెడ్డిపాడు గ్రామ సర్పంచ్ వంశపార్య ధర్మకర్తలుబుట్టి భారతమ్మ వ్యవహరించారు. అనంతరం 500మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దుర్గ దేవిఅలంకారంలో కామాక్షమ్మ అమ్మవారు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజున అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత దేవాలయంలో మంగళవారం అశ్వీజ శు ద్ధ విద్య కామాక్షమ్మ అమ్మవారు దుర్గాదేవిఅలంకారంలో దర్శనమిచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి సమేత అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు భరోసా



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడులు పెరిగాయని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి. భరోసా కల్పించేందుకే వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారని ఉదయగిరి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కొండా రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి అరాచ కాలను ఎదుర్కొనే విధంగా, వైఎస్సార్సీపీ కార్యకర్తలకు, ప్రజలకు భవిష్యత్తుపై నమ్మకం కలిగించే విధంగా డిజిటల్ బుక్ యాప్‌ను వైఎస్సార్సీపీ తీసుకొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో విధ్వంసపాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వ అరాచకాలపై ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతోందన్నారు. అధికారులను అడ్డుపెట్టుకుని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరించడమే కాకుండా అక్రమ కేసులు పెడుతు న్నారన్నారు. అక్రమ కేసుల వివరాలను బాధితులు డిజిటల్ బుక్ నమోదు చేస్తే వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారు లపైన కూడా వైసీపీ అధికారంలోకి రాగానే చట్టపర మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కూటమిపాలనలో ఇబ్బంది పడుతున్న ప్రతిఒక్కరూ డిజిటల్ బుక్కు వినియోగించుకుని తమ సమస్యను ఆధారాలతో సహా పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసర పల్లి సర్పంచ్ గౌస్ మొయిద్దీన్, మాజీ సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, దేవసాని సుధాకర్ రెడ్డి, దస్తగిరి అహ్మద్, షంషీర్, ఎండి సలీం, బసిరెడ్డి కృష్ణారెడ్డి దారపునేని చెన్నయ్య, చిన్న బాల, గానుపెంట ఓబుల్‌రెడ్డి రామయ్య తిరుపతి, పెంచలయ్య, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ జ్యోతి కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం చేత

# విచారణ చేయించాలి : దాసరి చెన్నకేశవులు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరులోని ప్రభుత్వ వైద్య కళాశాల భవనం 4వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న డాక్టర్ జ్యోతి హత్య కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం చేత విచారణ జరిపించాలని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో ఆమె ప్రభుత్వ డాక్టర్‌గా చిలత్తూరు పీహెచ్‌సిలో పని చేస్తున్నారు. అప్పట్లో డాక్టర్ జ్యోతి ఆత్మహత్యపై కనీసం శవ పంచనామా కూడా జరుగలేదన్నారు. అంతేకాకుండా సంబంధిత డిపార్ట్మెంట్ వారు కేసు కూడా నమోదు చెయ్యలేదని చెప్పారు. విధుల్లో ఉండి చనిపోతే జరగవలసిన ఏ చర్యలు కూడా జరుగలేదని విమర్శించారు. కనీసం ఆమె భర్త డాక్టర్ పెనుమాక రవిబాబు కూడా కేసు పెట్టలేదని, అనాధ శవం లాగా హాస్పిటల్ నుండి స్మశానానికి తీసుకెళ్లి అంత్యక్రియలు జరిపాలని వాళ్ళ మిత్రులు బాషా, రవి గొడవ చెయ్యగా జ్యోతి తల్లి దండ్రులు ఒప్పుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో దర్గా మిట్ట పోలీస్ వారు కేసు పెడితే మీరు ముసలోళ్ళు తిరగలేరని వారిని సముదాయించి కేసు వద్దు అని చెప్పి మనుమరాలిని ఇచ్చి పంపించారు. అలా కొంతకాలం జరిగాక డాక్టర్ రవి నా బిడ్డ నాకు కావాలి అని తెచ్చుకొన్నాడు. ప్రస్తుతం డాక్టర్ జ్యోతి తల్లితండ్రులు మంచం ఎక్కి అనారోగ్యం పాలయ్యారని చెప్పారు. డాక్టర్ జ్యోతి ఆత్మహత్య సమయంలో డాక్టర్ గర్నిపూడి సునీల్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. పై నుండి కిందకు దూకి ఉన్నారని ఆ సునీల్, డాక్టర్ రవి మంచి మిత్రులు అయిదేళ్ల వరకూ బిడ్డలు పుట్టకపోతే సునీల్‌తో మాట్లాడి కృత్రిమ గర్భం మార్గంలో బిడ్డను కనాలి అనుకొన్నప్పుడు ఈ బిడ్డ కలిగిందని చెప్పారు. జ్యోతి తల్లి దండ్రులు తన బిడ్డ హత్యకు డాక్టర్ రవిబాబు, డాక్టర్ సునీల్ కారణమని ఇది పథకం ప్రకారం ప్రేరేపిత హత్య అని ఆరోపిస్తూ వారిద్దరిపై కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపినా బిడ్డ హంతకులను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే తన మనుమరాలుని కూడా రవి చంపే అవకాశం ఉన్నందున పసి బిడ్డని మాకు అప్పగించ వలసినదిగా గ్రీవెన్స్‌లో అభ్యర్ధించి ఉన్నామని చెప్పారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని డాక్టర్ రవి, డాక్టర్ సునీల్‌ని వెంటనే అరెస్ట్ చెయ్యాలిని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు స్వర్ణ వెంకయ్య మాట్లాడుతూ.. జ్యోతి మరణం ఆత్మహత్య కాదు హత్య అని వెంటనే దోషులను అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మాల మహానాడు పాలేటి కోటేశ్వరరావు, గుంటపూడి ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ సౌత్ ఇండియా నవీన శెట్టికి ఘన సన్మానం




నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నుంచి మిస్ సౌత్ ఇండియా, మిస్ ఆంధ్రగా ఎంపికైన నవీనశెట్టి సన్మాన కార్యక్రమం నెల్లూరు నగరంలోని తేజస్విని గ్రాండ్‌లో నిర్వహించారు. 25 కళా సంఘాల అధ్యక్షులు హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరావతి కృష్ణారెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్ అభిషేక్ సింగంశెట్టి, వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, మిస్సెస్ నెల్లూరు వాయుగండ్ల సుప్రియ, న్యూట్రీషియనిస్ట్ మహాలక్ష్మి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మిస్ సౌత్ ఇండియా, మిస్ ఆంధ్ర విజేతగా నవీన శెట్టి నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నవీనని ఆదర్శంగా తీసుకొని నేటి యువత మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. నెల్లూరు కీర్తి ప్రతిష్టలను నవీన మరింత పెంపొందించిందన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలోనూ శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానంలో జరుగుచున్న శరన్నవ రాత్రి మహోత్సవ కార్యక్రమంలో సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారిని సోమవారం రాత్రి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు, ఏఎంసి చైర్మన్ అలేఖ్య, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## మంత్రితో కలిసి అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని స్థానిక దర్గామిట్ట నందు వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని మంగళవారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికిన దేవస్థానం సహాయ కమిషనర్ ఇతర అధికారులు, అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు, తీర్థప్రసాద వినియోగాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆనం రంగ మయూర్‌రెడ్డి, ఆలయ అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు, పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల పూడికతీత



వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు పంచాయతీ పరిధిలోని జై భీమ్ నగర్‌లో పూడిపోయిన మురుగు కాలువలను పూడిక తీయించారు. పంచాయితీ కార్యనిర్వహణాధికారి కె.రామారావు ఆధ్వర్యంలో పూడిక తీయించి కాలువలను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రాంతాలలో మురుగు నీటి కాలువలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు వృద్ధి చెంది అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయని ఆయన అన్నారు. అందుకే కాలువలు పరిశుభ్రంగా చేయాలని ఉద్దేశంతో ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిలవ లేకుండా చేసేందుకై చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇక్కడే కాకుండా పంచాయతీలో ఎక్కడైనా మురుగునీరు నిల్వ ఉంటే ఆ నీటిని తరలించేందుకు చరణ్ తీసుకొని పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ రాయుడు పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.







## శ్రీవారి బ్రహ్మోత్సవాల

# దృశ్యమాలిక










## శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం





## చంద్రప్రభ వాహనంపై శ్రీవారు







# ఉద్యమానికి సిద్ధమవుతున్న సచివాలయాల సిబ్బంది

### యాప్స్‌నుండి వైదొలిగిన ఉద్యోగులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు తమ కోర్కెల సాధనకు ఉద్యమానికి సిద్ధమయ్యేలా ఉన్నారు. ప్రథమంగా రెండురోజులుగా వారంతా అధికారిక వాట్స్‌యాప్ గ్రూపుల నుండి వైదొలుగుతున్నారు. తదుపరి అడుగు ఎలా వేయాలనే యోచనలో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈకార్యక్రమం జరుగుతుండగా ఆత్మకూరు ప్రాంతంలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు పూర్తిగా అధికార గ్రూపులనుండి వైదొలిగారు. అయితే మానవతాధృక్పథంతో బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామంటున్నారు. వారు ప్రతిరోజూ తమ సచివాలయాలకు హాజరవుతున్నా విధులు నిర్వహించకుండా సహాయ నిరాకరణలాగా వ్యవహరిస్తున్నారు. తమ ఆత్మగౌరవం దెబ్బతినేలాగా ఇంటింటికి తిరిగి సేవలందించే పరిస్థితినుండి తమను తప్పించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని చెబుతున్నారు. ఏపివిడబ్ల్యుఎస్‌యి రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు తాము అధికారయాప్‌లనుండి వైదొలుగుతున్నామని వారు సంబంధిత ఎండివోలకు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా తమను నిర్ణయించాక ఎలాంటి విధులు అప్పగించినా చేస్తామని, అయితే ఇంటింటా పెన్షన్ల పంపిణీ, సర్వేలకు వినియోగించరాదని వారు చెబుతున్నారు. తాము యాప్స్‌నుండి వైదొలిగినా కార్యాలయంలో ఉదయం10.30నుండి సాయంత్రం 5గంటలవరకు అందుబాటులో ఉంటామని వారు చెబుతున్నారు. వాలెంటరీ విధులుగా ఉండే ఇంటింటా సర్వేలనుండి తమకు విముక్తి కల్పించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ప్రొబేషనరి సమయంలో రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఆరుసంవత్సరాలు ఒకే పోస్టులో పనిచేసిన వారికి స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ఏఏ శాఖల ఉద్యోగులను ఆయా మాతృసంస్థల్లో విలీనం చేయాలని, అర్హతకు తగిన ప్రమోషన్ చానెల్ ఏర్పాటు చేసి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు. మరి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## వృత్తివిద్యతో భవిష్యత్తుకు బంగారుబాట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వృత్తివిద్యాకోర్సులతో విద్యార్థులకు బంగారుబాటలు తథ్యమని జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో మంగళవారం దసరాసెలవుల సందర్భంగా విద్యార్థులకు సమగ్రశిక్ష స్కిల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఇంటర్‌షిప్ నిర్వహించారు. పదిరోజులపాటు జరుగుతున్న ఈ ఇంటర్‌సిప్ కార్యక్రమాన్ని మల్లికార్జున మంగళవారం పరిశీలించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వృత్తి విద్యాట్రైనర్ గొల్లపాటి ఎజ్రా, నాగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవిగా జ్వాలాముఖిఅమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తర బలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో గతసోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిదవ రోజు మంగళవారం ఉదయం 6గంటలకే మంగళ వాయిద్యాలతో తోరబంధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, జ్వాలాముఖి అమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి ఖడ్గమాల విశేష పూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ దుర్గాదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా నలిశెట్టి వెంకటసుబ్బారావు, లక్ష్మిప్రసన్న, వారి కుమార్తె నిఖిల, శెట్టిపల్లి వాసుతేజ-హర్షితలు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటివద్ద నుండి భాజా భజంత్రీలు, బాణాసంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు.

# సమ్మెలో ప్రభుత్వవైద్యాధికారులు

- ఆత్మకూరులో నల్లబ్యాడ్జిలతో విధులు
- 3న ఛలో విజయవాడ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వ వైద్యాధికారులు ఈనెల 26వ తేదీ నుండి సమ్మెలో ఉండగా ఇతర ప్రాంతాల్లో వైద్యాధికారులు విధులు నిర్వహించడం లేదని తెలిసినా ఈప్రాంతంలో మాత్రం వైద్యాధికారులు మానవతాధృక్పథంతో నల్లబ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహిస్తున్నారు. పలు సమస్యలు పరిష్కారం కోరుతూ న్యాయమైన తమ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలంటూ వారు సమ్మెకు దిగారు. తమ నిరసనలో భాగంగా వైద్యాధికారులు ఈనెల3వతేదీన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి అక్కడ ధర్నా, మానవహారం నిర్వహించేలా నిర్ణయించారు. ప్రభుత్వ వైద్యాధికారులకు పి.జి కోర్సు అభ్యశించేందుకు 30శాతం అవకాశం ఉండగా ప్రభుత్వం తగ్గించిందని, గత ప్రభుత్వం 30 నుండి 15శాతంకు కుదించగా అప్పట్లో తామంతా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడంతో 20శాతంగా నిర్ణయించారని, కానీ నేటి ప్రభుత్వం మళ్ళీ ఆసంఖ్యను 20శాతంనుండి 15శాతంకు తగ్గించిందని, దాంతో తమకు ఉద్యమం అనివార్యమైందని వైద్యాధికారులు చెబుతున్నారు. నిర్ణీతకాలపరిమితిలో తమకు ఉద్యోగోన్నతులు కల్పించాల్సి ఉందని, 8 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న వారికి డిప్యుటి సివిల్‌సర్జన్‌గా, 12సంవత్సరాలు పూర్తిచేసుకున్నవారికి సివిల్ సర్జన్‌గా ప్రమోషన్లు ఇవ్వాలి ఉన్నా ప్రభుత్వం ఆవిధంగా అమలు చేయడం లేదన్నారు. డిఏ బకాయిలు 5 విడతలుగా చెల్లించకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఒక్కో వైద్యాధికారికి దాదాపు 2లక్షల రూపాయలు రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. వైద్యసేవలు అత్యసరసేవలు కాగా వైద్యాధికారులగురించి ప్రభుత్వం పట్టించుకొనకుండా నిర్లక్ష్యం చేయడం విచారకరంగా ఉందంటున్నారు. తమ డిమాండ్ల సాధనకుగాను సమ్మెకు దిగామని, ఈనెల3వతేదీన పెద్దఎత్తున ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించతలపెట్టామని, ఈలోగానైనా ప్రభుత్వం స్పందించాలని వైద్యాధికారులు కోరుకుంటున్నారు.

## లెవెన్ రాత్రులుగా నవరాత్రులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా అమ్మవార్ల ఆలయాల్లో తొమ్మిదిరోజులపాటు శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వమిస్తుండగా ఈదపా 11రోజులపాటి ఉత్సవాలు నిర్వహిస్తున్నరు. ఏదేవత ఉన్న ఆలయాల్లోనైనా అమ్మవారికి 9రోజులపాటు రోజుకొక అమ్మవారి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. ఈదపా గత22వతేదీ విజయదశమి పర్వదిన శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం కాగా ఈనెల2వతేదీ విజయదశమినాడు ముగియనున్నాయి. ఆత్మకూరు పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం, శ్రీకాశీనాయన ఆశ్రమంలోని దుర్గామల్లేశ్వరాలయం, ఉత్తర బలిజవీధిలోని శ్రీ జ్వాలాముఖిఅమ్మవారి దేవస్థానంలలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తుండగా అందరూ 11రోజులపాటు జరుపుతున్నారు. ఈఆయాల్లో శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు, శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారు, శ్రీజ్వాలాముఖిఅమ్మవారు, శ్రీ దుర్గాదేవి అమ్మవారులను ఈ 11రోజులపాటు రోజుకొక అలంకారంతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈదపా పాడ్యమి ఆలస్యంగా రావడంతో తిథులనుబడ్డి 11 రోజులు చేయాల్సి వచ్చిందని, ఒక్కో తిథి ఒకటిన్నరోజుకూడా వచ్చిందని, అందువలన మంగళవారం దుర్గాష్టమి, బుధవారం మహర్నవమి, గురువారం విజయదశమి పండుగలు చేయాల్సి వచ్చిందని సిద్ధాంతకర్తలు చెబుతున్నారు. ఏదేమైనా నవరాత్రులు కాస్తా లెవన్(11)రాత్రులుగా ఈదపా విజయదశమి వేడుకలు జరుగుతున్నాయి.

# ఆత్మకూరుకు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్‌కాలేజీ మంజూరు

- విద్యార్థులకు సాంకేతికవరప్రసాదం
- సాధించిన మంత్రి ఆనం
- నాడు 11విద్యాసంస్థల మంజూరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రదేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదల, ప్రత్యేక కృషితో ఆత్మకూరుకు విక్రమసింహపురి ఇంజనీరింగ్‌కాలేజి మంజూరైంది. ఈమేరకు విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ఆమోదం తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుండే అడ్మిషన్లు జరుగుతాయని చెబుతున్నారు. మంత్రి ఆనం కృషితో ఈనియోజకవర్గానికి ప్రభుత్వ సాంకేతికవిద్యను అందించేలా విక్రమసింహపురి ఇంజనీరింగ్ కాలేజి మంజూరైందని సర్వత్రా భావిస్తూ హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికే ఈకాలేజిలో ఇంజనీరింగ్ కళాశాలలో 300మంది విద్యార్థులతో బిటెక్ కోర్సులు ఐదు విభాగాల్లో ప్రారంభానికి నారాలోకేష్ ఆమోదం తెలిపారు. ఎన్‌డిఏ ప్రభుత్వం తొలిఏడాదిలోనే ఎన్నికల సమయంలో, అనంతరం ముఖ్యమంత్రి హోదాలో ఆత్మకూరుకు విచ్చేసినపుడు ఆనం రామనారాయణరెడ్డి విన్నపం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన మేరకు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజిని మంజూరు చేశారు. తాత్కాలికంగా ఈ కాలేజిని నెల్లూరులోని విఆర్‌ఏపిఎస్ కాలేజి భవనాల్లో తరగతులు నిర్వహిస్తారని, రెండేళ్ళలోపు ఆత్మకూరులో నూతన భవనాలు నిర్మించిన అనంతరం ఇక్కడ తరగతులు నిర్వహిస్థారని మంత్రి ఆనం పేర్కొన్నారు. విద్యారంగంలో మంత్రి ఆనం చొరవకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆత్మకూరు యువతకు తమ సొంత నియోజకవర్గంలోనే గుణాత్మకసాంకేతిక విద్య అందించేందుకు మార్గం ఏర్పడింది. ఆనం ముందస్తు దృష్టితో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాట ఏర్పాటుకానుంది. పేద, గ్రామీణ యువత ఇంజనీరింగ్ విద్యను అందుకునే అవకాశం ఏర్పడింది. యువత ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా విద్యారంగంలో అంకితభావంతో మంత్రి అడుగులు వేస్తున్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు తరాలకు ఆదర్శంగా నిలవనున్నాయి. ఆత్మకూరునుండే టెక్నాలజి మార్గంలో ఎంతోమంది యువత ముందుకు సాగేరోజు దరిచేరింది.



### నాడు 11విద్యాసంస్థలు సాధించిన మంత్రి ఆనం

ఆత్మకూరు నియోజకవర్గంలో 2009లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా కొనసాగారు. ఆసమ యంలో రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో దాదాపు 2వేల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచారు. అప్పట్లో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, ప్రాంతీయవైద్యశాల, మార్కెట్లు, అనేక కార్యాలయాల భవనాలు, పెన్నానదిపై అతిపెద్ద వంతెన, అనేక రోడ్లు, భవనాలు, వంతెనలు, సాగు, త్రాగునీటి పథకాలు సాధించారు. దాంతోపాటు ఆయన విద్యకు ప్రాధాన్యత నిస్తూ ఈనియోజకవర్గానికి 11ప్రత్యేక విద్యాసంస్థలను సాధించారు. నియోజకవర్గ కేంద్రానికేకాకుండా మండలాలకు కూడా ఆయన ప్రత్యేక విద్యాసంస్థలు సాధించారు. ఆత్మకూరు పట్టణానికి ఒక ప్రభుత్వ పలిటెక్నిక్, ఒక ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను సాధించగా ఈఏడాది ఒక బిసి గురుకులపాఠశాలను సాధించి దాన్ని కాలేజిగా కూడా అప్‌గ్రేడ్ చేయించారు. గతంలో ఈనియోజకవర్గంలోని ఏఎస్‌పే మండలానికి ఒక ఐటిఐ(హసనాపురం), ఒక మాడల్ హైస్కూల్,కాలేజి, ఒక కస్తూర్బాగాంధీబాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించారు. మర్రిపాడు మండలానికి ఒక మాడల్‌హైస్కూల్,కాలేజి, నందవరంకు ఒక కస్తూర్బాస్కూల్‌ను మంజూరు చేయించారు. చేజర్లమండలానికి ఒక గురుకులబాలికల పాఠశాల (ఆదూరుపల్లి)ని మంజూరు చేయించారు. అనంతసాగరం మండలానికి ఒక వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజి(సోమశిల)ను మంజూరు చేయించారు. సంగం మండలానికి ఒక ఐటిఐ మంజూరు చేయించారు. ఈ ఐటిఐకు భవనాలు లేకపోగా ఆనం రామనారాయణరెడ్డి మళ్ళీ ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రిగా వ్యవహరిస్తుండగా ల్యాంకోగ్రూప్స్ చైర్మెన్ లగడపాటి రాజగోపాల్‌లో చర్చించి ఆయన సంగంలో నిర్మించిన పక్కాభవనాలను ఐటిఐకి ఇచ్చేలా ఒప్పించి ప్రభుత్వం వద్ద ఈ ఐటిఐ పేరు లగడపాటి వెంకట్రామానాయుడు ఐటిఐగా నామకరణం చేసేలా ప్రభుత్వం నుండి జవో కూడా తెప్పించిన రామనారాయణరెడ్డి ఆభవనాల్లో ఐటిఐ ప్రారంబించేందుకు నిర్ణయించారు. అన్నిరంగాలకు ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధి సాధిస్తూనే విద్యకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక ప్రత్యేక విద్యాసంస్థలను సాధించడం విశేషం. ఈపరిణామాలతో జనాలు ఆయనకు జేజేలు పలుకుతున్నారు.

# ఆలయ పునః నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి ఆనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం మూలా పేటలోని ప్రముఖ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంను సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాల మధ్య మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్థానిక మూలాపేటలోని శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయాన్ని సుమారు 16.7కోట్ల రూపాయలతో దేవస్థానం పునః నిర్మాణ పనులు పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణ పనులను, ప్రణాళికలను కూలం కుశంగా పరిశీలించి అధికారులకు పలు సూచ నలు, సలహాలు అందజేసారు. సుమారు మూడున్నర ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా గతంలో ఉన్న గుడికి కొత్తగా నిర్మించిన గుడిలో గల వ్యత్యాసాలను వివరాలను అడిగి తెలుసుకు న్నారు. గర్భగుడి అంతటాలయం ఎంత స్థలం లో నిర్మిస్తున్నారు. వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అక్టోబర్ 29 తేదిన బుధవారం గంటల 11.18 నిమిషాలకు శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా పునర్నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్తపతి, ఇంజనీర్లు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవిగా రాజరాజేశ్వరి అమ్మవారు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ దుర్గా అలంకారం చేయుట జరిగింది. శ్రీ దుర్గా అలంకారంకు ఉభయకర్తలుగా శ్రీరావులపల్లి వెంకట్రామానాయుడు, సులోచనమ్మ వ్యవహరించారు. అనంతరం సంపుటీకరణ చండీహోమం జరిగింది. చండీ హోమం ఉభయకర్తలుగా సత్యనారాయణ గుప్త, రమణకుమారి వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయం నందు శ్రీ లలితా కుంకుమార్చన / మహాన్యాసంకు ఉభయకర్తలుగా నంబూరి సుబ్బానాయుడు, రాజమ్మ వ్యవహారించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారంకు ఉభయకర్తలుగా సన్నపురెడ్డి పెంచల రెడ్డి, శ్రీమతి పద్మావతి వ్యవహరించారు. భక్తుల కాలక్షేపం కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డితో కలిసి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. దర్శనం అనంతరం వేదాశీర్వచనము పలికి శేష వస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించుట జరిగింది. వీరికి దేవదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనరు ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, ఆలయసహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికినారు. మంత్రి వెంట కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, 28వ డివిజిన్ కార్పొరేటర్ చెక్కా అహల్య, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరుజనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష మిగిలిన సబ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## లలితా పరమేశ్వరిగా ఇరుకళల పరమేశ్వరి దేవి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీదేవీ శరన్నవరాత్రుల మహో త్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు స్థానిక శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో తొమ్మిదవ రోజు శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శమి చ్చారు. శ్రీ దేవీ శరన్నవ రాత్రులను పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి అభిషేకం, చండీయాగం, సాయంత్రం శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన పూజలు విశేష రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను కనులారా అమ్మవారి కరుణా కటాక్షముల కోసం, వీక్షించుట కోసము విచ్చేసిన భక్తులకు అర్చక స్వాములు, దాతలు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అలంకారంకు ఉభయకర్తలు ఇందుకూరు గురుస్వామి ఆచారి, రత్నమ్మ, చండీయాగం ఉభయకర్తలు చిల్లకూరు వేణు గోపాల్ రెడ్డి, వెంకట శేషమ్మ, శివ ప్రణీత్ రెడ్డి, సమైక్య, సాయి ప్రతీక్ రెడ్డి, కావ్య శ్రీ, మనుమరాలు, శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన ఉభయ కర్తలు చిల్లకూరు వేణు గోపాల్ రెడ్డి, వెంకట శేషమ్మ, శివ ప్రణీత్ రెడ్డి, సమైక్య, సాయి ప్రతీక్‌రెడ్డి కావ్య శ్రీ, మనుమరాలు గార్గిశ్రీ వ్యవహరించారు. అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ ఉభయకర్తలు కీ.శే వై.వి.యస్ ప్రశాంత్ జ్ఞాపకార్థం కుమారుడు బండారు మధు సుధన్ రెడ్డి, రజనీ వ్యవహరించారు. ఉదయం, సాయంత్రం ప్రసాద వినియోగం, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగినాయి. పై కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, నూతన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్ ఇతర కమిటీ సభ్యులు ముఖ్య అర్చక వారు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవిగా కన్యకాపరమేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు స్టోన్ హౌస్ పేటలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నిత్యం ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి శ్రీ సూక్త అభిషేకం, శ్రీ అమ్మవారి అష్టోత్తర సహస్ర నామార్చన, త్రిశతి, దేవి ఖడ్గమాల సప్తశతి పారాయణం పూజలు జరిగాయి. ఆలయంలో నిమ్మకాయలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.

## శ్రీ దుర్గాదేవిగా భువనేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ భువనే శ్వరి అమ్మవారు గాజుల అలంకర ణలో భక్తులకు దర్శనమివ్వడమైనది. అమ్మవారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా ఆనం రామనారా యణరెడ్డి, శిరీష (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు) వ్యవహరించారు. రాత్రి 7 గంటలకు శ్రీ భువనేశ్వరి అమ్మవారు శ్రీ దుర్గా అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడమైనది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా కీ.శే.నర్రా ఈశ్వర్‌రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు నర్రా రూపేష్‌కుమార్‌రెడ్డి వ్యవహరించారని కార్యనిర్వ హణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పందింటి సుబ్బయ్య



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హిమాన్సు శుక్లతో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య ఇతర సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో శేఖర్, పలిగిలి చిన్నయ్య, పల్లాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గదేవి అలంకరణలో అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండ లంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు దుర్గదేవిగా ఆలయాల్లో అమ్మవార్లు లను విశేషఅలంకరణలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలో అమ్మవారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారిని దుర్గదేవిగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## రెడ్‌క్రాస్‌కు భూరి విరాళం : పచ్చిపులుసు వెంకన్న



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ వ్యాపారవేత్త పచ్చిపులుసు వెంకటే శ్వరరావు రెడ్‌క్రాస్ నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు మూడు లక్షల విరాళం ప్రకటించారు. మంగళవారం అయన రెడ్‌క్రాస్ తలసే మియా డే కేర్ సెంటర్‌ను సందర్శించి తలసేమియా బాధిత చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల మందుల కోసం పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంపై మొదటి అంతస్తు నిర్మాణ పనుల నిమిత్తం 3లక్షలు విరాళం ప్రకటించారు. రెడ్‌క్రాస్ సభ్యులు వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, డాక్టర్ పామూరు శ్రీధర్, కల్లయ్య, కనమర్లపూడి భార్గవ, బియస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో నందకిషోర్ రెడ్డి భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కాకతీయ కీర్తి పురష్కార స్వీకరించిన నెల్లూరు నందకిశోర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కలసిన ఆయన పుష్ప గుచ్చం అందించారు. భారతీయ సనాతన సంస్కృతిపై అనేక పరిశోధనలు చేసి ప్రపంచానికి సాటి చెప్పిన నందకిశోర్ రెడ్డిని కలెక్టర్ అభినందించారు. సనాతన సంస్కృతిపై పరిశోధనలు కొనసాగించాలని ఆయన కోరారు.